మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



కౌంటింగ్ ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ రవినాయక్

## అరుణమ్మకు ఘనస్వాగతం

**పియు వద్దకు వేలాదిగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు**

మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 04 ప్రభాతవార్త : పాలమూరు యూనివర్సిటీ వద్ద డికె అరుణమ్మకు బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. భారీ జనసందోహం నడుమ అరుణమ్మ విజయయాత్ర నిర్వహించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం వేల సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున యూనివర్సిటీ వద్దకు చేరుకుని ర్యాలీ నిర్వహించారు. పటాకులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. భారత్ మాతాకీ జై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.



కౌంటింగ్ కేంద్రం వద్దకు చేరుకున్న బీజేపీ శ్రేణులు



# పాలమూరు బీజేపీదే..

డీకే అరుణ 510747

చల్లా వంశీచంద్‌రెడ్డి 506247

మన్నె శ్రీనివాస్‌రెడ్డి 154296

- ఉత్కంఠగా సాగిన మహబూబ్‌నగర్ కౌంటింగ్
- డీకే అరుణకు 5,10,747, చల్లాకు 5,06247ఓట్లు
- 4,500 ఓట్ల స్వల్ప ఓట్లతో ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి
- సీఎం సొంత ఇలాఖాలో కాంగ్రెస్ ఆధిక్యత
- నాగర్‌కర్నూల్‌లో మల్లురవి 94,414, భరత్ ప్రసాద్..
- రెండు చోట్ల మూడో స్థానానికే పరిమితమైన బీఆర్ఎస్
- ఆయా పార్టీ శ్రేణుల సంబురాలు

**మహబూబ్‌నగర్ పార్లమెంట్‌లో రౌండ్ల వారీగా పొందిన ఓట్ల వివరాలు**

| క్రసం | బీజేపీ | కాంగ్రెస్ | బీఆర్ఎస్ |
|---|---|---|---|
| 01 | 25957 | 25329 | 9434 |
| 02 | 26180 | 24215 | 10622 |
| 03 | 28406 | 24015 | 7705 |
| 04 | 26877 | 22589 | 8442 |
| 05 | 23432 | 23807 | 10659 |
| 06 | 26443 | 22525 | 8743 |
| 07 | 24909 | 22568 | 8309 |
| 08 | 26710 | 25478 | 7552 |
| 09 | 22576 | 28029 | 8237 |
| 10 | 27442 | 24806 | 7165 |
| 11 | 26911 | 27415 | 5608 |
| 12 | 23801 | 30767 | 6270 |
| 13. | 30960 | 25287 | 6777 |
| 14 | 25752 | 24264 | 7472 |
| 15 | 23630 | 25203 | 6519 |
| 16 | 21027 | 25923 | 8399 |
| 17 | 26656 | 27041 | 6030 |
| 18 | 27083 | 26511 | 6815 |
| 19 | 23938 | 24626 | 6805 |
| 20 | 14990 | 18341 | 5016 |
| 21 | 3067 | 4372 | 1717 |
| మొత్తం | 506747 | 503111 | 154296 |

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 4, ప్రభాతవార్తః లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఉత్కంఠగా సాగాయి. ఉమ్మడి పాలమూరులోని రెండు పార్లమెంట్ స్థానాలకు జరిగిన కౌంటింగ్ ప్రక్రియలో నాగర్‌కర్నూల్‌లో కాంగ్రెస్, మహబూబ్‌నగర్‌లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో డీకే అరుణకు పోస్టల్ బ్యాలెట్ కలిపి 5,10,747ఓట్లు రాగా, చల్లా వంశీచంద్‌రెడ్డికి 506247ఓట్లు వచ్చాయి. 154296ఓట్లతో బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి మూడో స్థానానికే పరిమితం అయ్యారు. దీంతో డీకే అరుణ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిపై 4500ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారు. డీకే అరుణ మొదటి రౌండ్ నుంచి తన లీడ్‌ను చివరి రౌండ్ వరకు కొనసాగిస్తూ వచ్చారు. ఇదిలా ఉండగా సీఎం రేవంత్‌రెడ్డి సొంత ఇలాఖా కొడంగల్‌లో 21రౌండ్లలోనూ కాంగ్రెస్ ఆధిక్యత ప్రదర్శించడం విశేషం. ఓటర్లు ముఖ్యమంత్రిపై తన అభిమానం చాటాకున్నట్లు తెలుస్తున్నది. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో మల్లురవి 94,414, మెజార్టీతో గెలుపొందగా భరత్‌ప్రసాద్ 3,70,658 ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. 321343ఓట్లతో మూడోస్థానంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నిలిచారు.

### చదువురాని అధికారులు..!

పోస్టల్ బ్యాలెట్‌లోనూ ఓట్లు రిజెక్ట్ అవడం గమనార్హం. సుమారు వెయ్యి ఓట్ల వరకు ఇన్ వ్యాలిడ్ ఉండడం, 106ఓట్లు రిజెక్ట్ చేయడంతో సామాన్య ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. ఉన్నత చదువులు చదివి పెద్ద పెద్ద ఉద్యోగాలు చేస్తూ ఓటు వేయడానికి రాకపోవడం ఏంటని ముక్కునవేలేసుకుంటున్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్‌లో పోస్టల్ బ్యాలెట్‌లో మొత్తం 8708ఓట్లు వేయగా 847 ఓట్లు ఇన్‌వ్యాలిడ్‌గా అధికారులు గుర్తించారు. 106ఓట్లను రిజెక్ట్ చేయగా. నోటాకు 44ఓట్లు పోలయ్యాయి. పోస్టల్ బ్యాలెట్ కింద డీకే అరుణకు 4000ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి 3136ఓట్లు పోలయ్యాయి. పోస్టల్ బ్యాలెట్‌లోనూ బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి 496ఓట్లు పొంది మూడో స్థానంలో నిలిచారు. ఉద్యోగులు సైతం బీజేపీ మద్దతు పలుకడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా రౌండ్ల వారీగా చూస్తే 05,09,11, 12, 15, 16, 17,19,20,21 లల్లో కాంగ్రెస్ స్వల్ప ఆధిక్యం ఆధిక్యం ప్రదర్శించినా పార్లమెంట్ సెగ్మెంట్ ఫలితం మొత్తంగా చూస్తే డీకే అరుణ ప్రతి రౌండ్‌లోనూ తన లీడ్ కొనసాగిస్తూ రావడంతో గెలుపు సునాయసమైంది.

### ఇది పాలమూరు ప్రజల గెలుపు

మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 04 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికలు తన గెలుపు పాలమూరు ప్రజల గెలుపని, తన గెలుపునకు అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్తకు మహబూబ్‌నగర్ బిజెపి ఎంపి డికె అరుణ కృతజ్ఞతలు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం సమీపంలోని పాలమూరు యూనివర్సిటీలో కౌంటింగ్ ప్రక్రియ అనంతరం జిల్లా రిటర్నింగ్ అధికారి డికె అరుణకు లోక్‌సభ ఎంపి అభ్యర్థిగా గెలుపొందినట్లు ధృవపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ గెలుపు మహబూబ్‌నగర్ అభివృద్ధికి మలుపు తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రతి కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన గెలుపు పాలమూరు అభివృద్ధికి ఒక మలుపు కానుందని పునరుద్ఘాటించారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు.



| మహబూబ్‌నగర్ పార్లమెంట్ | |
|---|---|
| మొత్తం ఓటర్లు | 16,83,709 |
| పోలైన ఓట్లు | 12,21,748 |
| నోటా | 4330 |
| రిజెక్టడ్ ఓట్లు | 953 |
| **పోస్టల్ బ్యాలెట్** | |
| మొత్తం ఓట్లు | 8708 |
| ఇన్‌వ్యాలిడ్ | 847 |
| రిజెక్టెడ్ ఓట్లు | 106 |
| నోటా | 44 |
| డీకే అరుణ | 4000 |
| చల్లా వంశీచంద్‌రెడ్డి | 3136 |
| మన్నె శ్రీనివాస్‌రెడ్డి | 496 |

# అడుగు దూరంలో ఓటమి..

**ఓటమిని భవిష్యత్తులో గుణపాఠంలా తీసుకొని ముందుకు సాగుతా..**

**బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి భరత్‌ప్రసాద్**

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 04 ప్రభాతవార్త: ఎన్నికల్లో గెలుపోటములు సహజమేనని, ఈ ఓటమిని భవిష్యత్తులో ఒక గుణపాఠంలాగా తీసుకొని ముందుకు సాగుతానని బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్ పేర్కొన్నారు. ఎన్నికల కౌంటింగ్ అనంతరం మీడియాతో మాట్లాడుతూ మోడీ మూడోసారి ప్రధానిగా ఎన్నికవుతున్న తరుణంలో బీజేపీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ 7నియోజకవర్గ కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారని గుర్తు చేశారు. గెలుపుకు ఒక్క అడుగు దూరంలో ఓడిపోవడం జరిగిందని, ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటానని ఆయన పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగురడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 2019 ఎన్నికలకు, 2024 ఎన్నికలకు రాష్ట్రంలో బీజేపీ బలం పెంచుకుందని, బీజేపీని ప్రజలు ఆదరిస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ పార్టీకి ఊహించిన స్థాయి కంటే ఎక్కువ స్థానాలను మోడీకి అందించారని, మోడీ ప్రధాని కావడంలో బీజేపీ ఎంపీ అభ్యర్థులను బహుమతిగా అందించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీలు ప్రజలకు అందే విధంగా కృషి చేయాలని, ఇందుకు ప్రజల పక్షాన పోరాటం చేస్తానన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు జక్కా రఘునందన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పోతుగంటి భరత్‌ప్రసాద్

# కందనూలులో కాంగ్రెస్ హవా..

- ముక్కోణపు పోటీలో 94,414 ఓట్ల గెలుపుతో కాంగ్రెస్ గెలుపు
- పోటా పోటీగా సాగిన పోరులో కాంగ్రెస్‌దే పైచేయి

మల్లురవి 4,59,259

పి భరత్‌ప్రసాద్ 3,64,898

ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ 3,19,216

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 4 ప్రభాతవార్త: గత నెల 13వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ స్థానాలకు ఎన్నికలను కేంద్ర ఎన్నికల అధికారులు నిర్వహించారు. మంగళవారం విడుదలైన ఎన్నికల ఫలితాల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన డాక్టర్ మల్లురవి తన సమీప ప్రత్యర్థి బీజేపీ పార్టీ అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్‌పై 94,414ఓట్ల తేడా అధిక్యతతో గెలుపొందారు. పోటా పోటీగా సాగిన కౌంటింగ్‌లో మల్లురవిని విజయం వరించింది. మల్లురవికి మొత్తం 4,59,259 ఓట్లు పోల్ కాగా, బీజేపీ పార్టీ అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్ 3,64,898 ఓట్లతో ద్వితీయ స్థానంలో, బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ 3,19,216 ఓట్లు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. పోస్టల్ బ్యాలెట్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవికి 5813 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్‌కు 5780 ఓట్లు పోలయ్యాయి. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్‌కు 2127ఓట్లు నమోదయ్యాయి. రెండు, మూడు రౌండ్లలో తప్ప బీజేపీ అభ్యర్థి ఆధిక్యత ప్రదర్శించలేదు. మిగతా 22 రౌండ్లలో, పోస్టల్ బ్యాలెట్‌లలో మల్లురవి ఆధిక్యత ప్రదర్శించి 94,414 ఘన విజయం సాధించారు. బీజేపీకి గద్వాల, అలంపూర్, వనపర్తి నియోజకవర్గాల్లో ఓటింగ్ శాతం పెరిగింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవికి కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ నియోజకవర్గాల్లో మెజార్టీ లభించింది. ముక్కోణపు పోటీలో మల్లురవి విజయం సాధించగా సమీప బీజేపీ అభ్యర్థి ద్వితీయ స్థానంలో నిలువగా, బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ప్రధాన



పోటీ ఉంటుందని భావించిన తరుణంలో గద్వాల్, అలంపూర్, వనపర్తి నియోజకవర్గాల్లో బీజేపీకి అనుకూలంగా ఓటింగ్ జరగడంతో బీఆర్ఎస్ మూడో స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవికి పలు నియోజకవర్గాల్లో ఆశించినంతగా మెజార్టీ లభించలేదు. ఆయా నియోజకవర్గాల్లో మెజార్టీ సాధించి ఉంటే 2లక్షల ఓట్లకు పైగా మెజార్టీ సాధించేవారని కాంగ్రెస్ శ్రేణులు అంచనా వేస్తున్నారు.

### ఆలయంలో పూజారిగా అందుబాటులో ఉంటా..

నాగర్‌కర్నూల్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీని గెలిపించి తనకు భారీ మెజార్టీని అందించిన నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానని ఎంపీ డాక్టర్ మల్లురవి పేర్కొన్నారు. విజయం అనంతరం మీడియాతో ఎంపీ డాక్టర్ మల్లురవి మాట్లాడుతూ ఒక దేవాలయంలో పూజారిగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో అభివృద్ధికి పెద్దపీట వేస్తానన్నారు. తన గెలుపు కోసం సహకరించిన మంత్రులు, ఎమ్మెల్యేలకు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## నాగర్‌కర్నూల్‌లో విజయోత్సవ ర్యాలీ

**మల్లురవికి మంత్రి, ఎమ్మెల్యేల అభినందనలు**

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 04 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో నిలిచిన మల్లురవి మూడోసారి ఎంపీగా గెలుపొందారు. కౌంటింగ్ మొదలైన మొదటి రౌండ్ నుంచి చివరి రౌండ్ ముగిసే వరకు కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లురవి 94,414 ఓట్ల మెజార్టీతో గెలుపొందడంతో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ సంబురాలు నిర్వహించుకున్నారు. ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి నివాసం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు భారీ ర్యాలీ నిర్వహించి విజయోత్సవ సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి ఎంపీ మల్లురవి, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ మల్లురవి గెలుపు ప్రజా గెలుపు అని, మల్లురవి గెలుపునకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఆశీర్వదించి గెలిపించినందుకు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మల్లురవి పేర్కొన్నారు. తన గెలుపునకు కృషి చేసిన మంత్రి, ఎమ్మెల్యేలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తాలో బాణసంచా కాల్చి సంబురాలు నిర్వహించుకున్నారు.



ఎంపీ మల్లురవితో మంత్రి జూపల్లి, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతలు

## వనపర్తి ప్రజలకు రుణపడి ఉంటా..

**బిఆర్ఎస్ పార్టీని ప్రజలు కొర్రుకాల్చి వాత పెట్టారు..**

**తోడు దొంగలు మెజార్టీ ఆపలేకపోయారు...!**

**ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి..**

వనపర్తి ప్రతినిధి, జూన్ 4 ప్రభాతవార్త : పార్లమెంట్ ఎలక్షన్‌లో మల్లు రవి మెజార్టీతో గెలుపొందడంతో రాజీవ్ చౌక్‌లో ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ మొన్న జరిగిన అసెంబ్లీ ఎలక్షన్ లో బిఆర్ఎస్ పార్టీని బొందపెట్టి కార్ షెడ్డుకు పంపించారు. ఈ రోజు కుడా పార్లమెంట్ ఎన్నికల్లో తుక్కు తుక్కుగా ఓడించి స్క్రాప్ కు పంపారు. దేశ్ కి నేత అన్న నాయకునికి ఒక్క సీటు కూడా రాకపోవడం చాలా విడ్డూరంగా ఉంది వనపర్తిలో టిఆర్ఎస్ పార్టీ నాయకున్ని ప్రజల వంద అడుగుల పాతాళానికి పంపారు. ఇక్కడ ఉన్నటువంటి నాయకుడు సోనియాగాంధీ ని మొక్కినప్పుడు ఏమయింది మీ సంస్కారం, తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీని అపహాసంగా మాట్లాడినందుకు , ఇక్కడి ప్రజలు కరో కాల్చి వాత పెట్టారు. వనపర్తి నియోజకవర్గంలో కొందరు తోడుదొంగలు ఎక్కడైతే మెజార్టీ వస్తుందని మెజార్టీ ఆపేందుకు నాన అవస్థలు పడ్డారు అయినా కూడా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసినారు మెజార్టీ వస్తే మేఘారెడ్డి పేరు వస్తుందని ప్రయత్నం చేసినా కూడా ఐదు వేల మెజార్టీ ఇచ్చిన వనపర్తి ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్న మీ ప్రేమ ఆప్యాయతకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని వనపర్తి నియోజకవర్గానికి అన్ని విధాలుగా అభివృద్ధి కొరకు శాయశక్తుల కృషి చేస్తానని, కేంద్రంలో అధికారంలో వస్తే మల్లు రవి కేంద్ర మంత్రిగా వనపర్తి నియోజకవర్గం కొరకు అన్ని రకాల సహకారం అందిస్తారు. ఇక్కడ కొందరి అన్ని రకాల సమకారం అందిస్తారు. ఇక్కడ కొందరి నాయకులకు చెప్తున్నా మీ తాటాకుల చెప్పులకు మేఘారెడ్డి భయపడడు, వనపర్తి నియోజకవర్గాన్ని మీ తాతలు మీకు ఏమైనా రాసిచ్చిండ్రా అని దుయపడ్డారు. బిజెపి అక్షింతల పార్టీ అయోధ్యలో బిజెపి అభ్యర్థి కూడా గెలవలేదు, బిజెపిని చూసి ఎవరు ఓటు వెయ్యలేదు దేవుని చూసి మాత్రమే ఒకటే వేశారు రాబోయే రోజుల్లో అలా జరిగే పరిస్థితులు లేవు అన్ని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి తైలం శంకర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస గౌడ్, లకాకుల సతీష్, మున్సిపల్ చైర్మన్ మహేష్, కౌన్సిలర్ బొపనపల్లి వెంకటేష్, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

## జూన్ 6న ధర్నాను జయప్రదం చేయండి



**ఆత్మకూరు జూన్ 4 ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ కూలీల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు జరగనున్న ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు విజ్ఞప్తి చేశారు ఈ మేరకు ఆయన మంగళవారం ఆత్మకూరులో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా ఉపాధి కూలీల ఐక్యంగా ఉద్యమించాలని ఆయన విజ్ఞప్తి చేశారు రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ కూలీలకు ప్రతి రోజు 600 రూపాయలతో కూడిన వేతనం చెల్లించాలని పని జరిగే ప్రదేశాలలో మీట్లకు కనీస సౌకర్యాలు కల్పించి ఉపాధి కూలీలకు రక్షణ కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జూన్ 6న జరిగే ధర్నాకు జిల్లా వ్యాప్తంగా వేలాదిగా ఉపాధి కూలీలు తల్లి రావాలని ఆయన కోరారు.

## భూత్పూర్‌లో బీజేపీ విజయోత్సవ సంబరాలు..!!



**భూత్పూర్, జూన్ 4, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ లోక్‌సభ ఎంపిగా డీకే అరుణ విజయం సాధించినందున మంగళవారం సా యంత్రం భూత్పూర్ పట్టణ కేంద్రంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు విజయో త్స వ సంబరాలు నిర్వహించారు. బస్టాం డ్ కూడలిలో బాణా సంచాలు కాల్చి, పరస్ప రం సీట్లు తినిపించు కున్నారు. 'బీజేపీ జిం దాబాద్.. నరేంద్రమో డీ నాయకత్వం వర్ధిల్లాలి..' అంటూ నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధానిగా నరేంద్రమోడీ మూడో సారి ప్రధాని అవుతున్నారని, మూడో సారి మోడీ విజయం సాధించి ప్రధానిగా హాట్రిక్ కొడుతున్నారని, సుస్థిర పాలనకు నిదర్శనంగా ప్రధాని మోడీ దేశ చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రవీందర్‌రెడ్డి, రవీందర్, రాంరెడ్డి, లిక్కి హరినాథ్‌గౌడ్, గూటం శ్రీను, గొడుగు అంజనేయులు, ఆగిరి రవి తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకాంక్షలను నెరవేర్చేది కాంగ్రెస్

### అంబరాన్నంటిన కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**బిజినేపల్లి, జూన్ 04 ప్రభాతవార్త :** తెలంగాణలో స్వేచ్ఛ, సామాజిక న్యాయం, పేదల ఆకాంక్షలను నెరవేర్చేది కాంగ్రెస్ పార్టీ ఒకటేనని ఆ పార్టీ నాయకులు అన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా మల్లురవి గెలుపు పట్ల కేటి తిరుపతయ్య, కూచుకుళ్ల సుహాసన్‌రెడ్డి, గగనమోని తిరుపతయ్య, మిద్దె రాములు హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మల్లురవి గెలుపు పట్ల ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ జెండాలు చేతపట్టి ర్యాలీలు చేశారు. టపాకాయలు పేల్చి స్వీట్లు పంచిపెట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ హామీలే పేదలను సంపన్నులను చేస్తాయని పలువురు నాయకులు అన్నారు. జడ్పీటిసి తూమ్ హరికిరణ్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నోకష్టాలు ఎదుర్కొని సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చి విషయాన్ని ప్రజలు గమనించారని, కాంగ్రెస్ పార్టీ మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత పథకాలతో పేదల జీవితాలకు వెలుగులు వస్తాయని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టారని అన్నారు. మండల నాయకులు మలిశెట్టి వెంకటస్వామి, సర్పంచ్ అమృత్‌రెడ్డి, బంగారయ్య, బిజెపి, బిఆర్ఎస్ పేద రైతులకు చేసిందేమి లేదని విమర్శించారు. సంబరాల కార్యక్రమంలో కొడిదల రాము, దయాకర్‌రెడ్డి, చిక్కంద్ర రాములు, డా. తిరుమల్, శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, రామచందర్, అవంతిశంకర్, హరీశ్వర్‌రెడ్డి, గోవింద నాయక్, సందడి రవిందర్‌రెడ్డి, ఆంజనేయులు, వాల్యానాయక్ పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**మాగనూరు, జూన్ 04 ప్రభాతవార్త :** మాగనూరు మండలంలోని వర్కూరు వాగులో అక్రమంగా ఇసుకను ట్రాక్టర్‌ను నింపడాన్ని గమనించినటువంటి పోలీసులు కృష్ణప్రసాద్ ఖాజా వెళ్లి విచారించగా ఇసుకను తరలించడానికి గల అనుమతి పత్రాలను చూపించమని కోరగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలించడానికి వివరాలు తెలుసుకున్న కానిస్టేబుల్స్ ట్రాక్టర్ చిన్న రాములు అంజప్ప తండ్రి చిన్నరాములు నారాయణ ట్రాక్టర్ ఓనర్ వాకిటి లక్ష్మణ్ తిమ్మన్న అక్రమంగా ఇసుకను తరలించడంతో ట్రాక్టర్ నంబర్ టిఎస్ హెచ్ 1344 గల నంబర్‌పై అక్రమంగా ఇసుకను నింపుతున్న ట్రాక్టర్, డ్రైవర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది. వీటి విషయంపై చట్ట పరమైనటువంటి చర్యలు తీసుకుంటారని తెలిపారు.



## ఒరిగిన విద్యుత్ స్తంభంతో పొంచి ఉన్న పెను ప్రమాదం

**మిడ్జిల్, జూన్ 04 ప్రభాతవార్త :** తండా మీదుగా వెళుతున్న 11 కెవి విద్యుత్ స్తంభాలు బీటలు వారి ఒకవైపు వారికి అత్యంత ప్రమాదకరంగా మారింది. దీంతో ఏ క్షణంలోనైనా విద్యుత్ స్తంభం ఒరిగిపోయి తండా అంతటికి విద్యుత్ ప్రమాదం సంభవించే అవకాశం ఉండడంతో తమ్ముడి కుంట గిరిజనులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. మిడ్జిల్ మండల పరిధిలోని తమ్ముడి కుం తండా వద్ద ఇండ్ల మధ్యలో నుంచి 11 కెవి లైన్లు గత దశాబ్దాల కాలం నుంచి వెళ్తుందని ఇండ్లపై నుండి వెళ్తున్న హై టెన్షన్ లైన్ పక్కకు మార్చాలని గిరిజనులు విద్యుత్ అధికారులకు ఆర్జీ పెట్టుకొని ఉన్నారు. అక్కడ సంబంధించిన మరమ్మతులు గత వారం రోజుల క్రితం విద్యుత్ శాఖ అధికారులు చేపట్టడంతో తండా ఇండ్లలో మధ్యలో నుంచి మరమ్మతులు చేపట్టి ఇండ్లకు సమీపం నుంచి మార్చారు కానీ మార్చిన స్తంభాలు అన్ని బేస్మెంట్ పగుళ్ల వచ్చి స్తంభాలు ఒకవైపు ఇండ్లవైపు ఒరిగి ఉండడంతో హై టెన్షన్ లెవెన్ కెవి విద్యుత్ వైర్లు ఏ క్షణమైనా తండాలలోని ఇండ్లపై తెగిపడే అవకాశం పొంచి ఉందని అదే జరిగితే తండాలోనే గిరిజనులకు పెనుప్రమాదం సంభవించే అవకాశం ఉంది. గతవారం రోజుల క్రితమే విద్యుత్ స్తంభాల మరమ్మతులు చేపట్టిన విద్యుత్ శాఖ అధికారులు నాసిరకం పనులు చేపట్టడంతోనే స్తంభాలు పగులు వచ్చాయని విమర్శించారు. విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్య స్పష్టంగా కనబడుతుందని గిరిజనులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి ఒరిగిన స్తంభాలు సరిచేసి ఆదుకోవాలని వారు కోరారు.



ఒరిగిపోయిన విద్యుత్ స్తంభాలు

## ఘనంగా టీడీపీ శ్రేణుల సంబురాలు...

**కల్వకుర్తిటౌన్, జూన్ 04 ప్రభాతవార్త:** ఏపీలో వెలువడిన ఫలితాల్లో టీడీపీ పార్టీ అఖండ మెజార్టీతో గెలుపొందడంతో కల్వకుర్తి పట్టణంలో టీడీపీ శ్రేణులు పాలమూరు చౌరస్తాలో బాణసంచాలో కాల్చి సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా యాదిలాల్ మాట్లాడుతూ ఏపీలో టీడీపీ పార్టీకి ప్రజలకు పట్టాం కట్టారని, అన్యాహామైన రీతిలో వైసీపీని ఓడించి ప్రజాక్షేత్రంలో ప్రజలు తమ ఓట్లతో స్పష్టమైన మెజార్టీని అందించారు. సంబురాల్లో టీడీపీ శ్రేణులు వజ్రలింగం, తిమ్మయ్య, ఆనంద్, ధర్మేంద్ర తదితరులు ఉన్నారు.



# ఎమ్మెల్సీ గెలుపులో నడిగడ్డ నేతల హవా..

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో బెడిసి కొట్టిన సీఎం రేవంత్ రెడ్డి వ్యూహం...
### పాలమూరులో పారని సీఎం, మంత్రి జూపల్లి, ఎమ్మెల్యేల మంత్రం....





ఎమ్మెల్సీని సన్మానం చేస్తున్నా ప్రజా ప్రతినిధులు

**గద్వాల ప్రతినిది, జూన్ 4 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రం పని చేయలేదు. మంత్రి జూపల్లి 11 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఇద్దరు ఓడిపోయిన అభ్యర్థులు ఎంత కష్టపడిన స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని మాత్రం గెలిపించుకోలేకపోయారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అపర కుబేరుడైన జీవన్ రెడ్డికి ఓటమి తప్పలేదు. 2004 లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా పోటి చేసి అప్పటి సిఎం రాజశేఖర్ రెడ్డి నిలిపిన కాంగ్రెస్ అభ్యర్థిని రేవంత్‌రెడ్డిని ఓడించి ఎమ్మెల్సీగా గెలిచి సంచలనం సృష్టించారు. ఆ ఎన్నికలలో ప్రస్తుత బీఆర్ఎస్ ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ఎమ్మెల్సీగా రేవంత్ రెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు సిఎం రేవంత్ రెడ్డి ఈ ఎమ్మెల్సీ ఎన్నికను ఎంతో ప్రతిష్టగా తీసుకుని పార్టీ ఎమ్మెల్యేలకు, మంత్రి జూపల్లి కృష్ణారావుకు బాధ్యతలు అప్పజెప్పారు. 200 ఓట్లతో ఎమ్మెల్సీ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుస్తున్నాడని కూడా సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. కానీ ఫలితం లేకుండా పోయింది. కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయ లోపం కారణంగా కాంగ్రెస్ ఓడిందని విశ్లేషకులు అంటున్నారు. స్వంత జిల్లాలో జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికలలో పాలమూరు బీఆర్ఎస్ కు చెందిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలతో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ గెలుపులో గద్వాల బిఆర్ఎస్ ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కీలక పాత్ర పోషించారని ఆ పార్టీ కీలక నేతలు అంటున్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలోని పోటీ చేసేందుకు ఎ ఒక్క బీఆర్ఎస్ నాయకుడు ముందుకు రాణి సమయంలో గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి రంగంలోకి దిగి షాద్‌నగర్ నియోజకవర్గంకు చెందిన ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నవీన్ రెడ్డిని ఒప్పించి, మెప్పించి తెరమీదికి తెచ్చారు. ఆయనను తన వెంట తీసుకుని టీఆర్ఎస్ ట్రబుల్ షూటర్, ఆరడుగుల బుల్లెట్ మాజీ మంత్రి హరీష్ రావును తెలంగాణ భవన్లో కలిపారు. అక్కడి నుండి మాజీ సీఎం కెసిఆర్‌ను కలిశారు. అదే రోజు నవీన్ కుమార్ రెడ్డికి స్థానిక సంస్థల ఎన్నికలలో పోటి చేసేందుకు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ రావుల చంద్రశేఖర్ రెడ్డి మాత్రమే ఉన్నారు. పోటీ చేసేందుకు ఎవరు రాణి సమయంలో ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి సమయ స్ఫూర్తితో వ్యవహరించి ఎమ్మెల్యే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపులో తనదైన పాత్ర పోషించారు. అధినేత కేసిఆర్ ఆదేశాలతో బీఫాం నుండి మొదలుకొని నామినేషన్ వేసి, 14 నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి, సుమారు 800 మంది స్థానిక సంస్థల ఓటర్స్‌ను మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు సహకారంతో గోవా యాత్రకు తీసుకెళ్లి అందరిని వారం రోజులు క్యాంపు ఏర్పాటు చేయడం, ఆ క్యాంపులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు వచ్చేలా చేయడంలో ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి పాత్ర కీలకంగా ఉందని పార్టీ ముఖ్య నాయకులు అంటున్నారు. ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ఎన్నికలు ఏవైనా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో తనదైన శైలిలో ముందుకు అడుగు వేసి విజయం సాధిస్తున్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో అభ్యర్థి దొరకదు అన్న దగ్గర నుండి నవీన్ రెడ్డి అనే వ్యక్తికి ధైర్యం భరోసా కల్గించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఒప్పించి ఎమ్మెల్సీ టికెట్ ఇప్పించి ఇప్పుడు బిఆర్ఎస్ అభ్యర్థి నవీన్ రెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించారని పార్టీ నాయకులు అంటున్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని ఉమ్మడి జిల్లా నాయకులే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పార్టీల నాయకులు ఆయనను అభినందిస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి గెలుపులో గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కింగ్ మేకర్‌గా ట్రబుల్ షూటర్‌గా నిలిచాడని పార్టీ నాయకులు అంటున్నారు.

## ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలి..



ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న జిల్లా ఉపాధ్యక్షుడు, అజయ్

**అమరచింత జూన్ 4 ప్రభాతవార్త :** ఉపాధి హామీ పతకంలో పనిచే స్తున్న కూలీల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, అజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం అమరచింత మండల పరిధిలోని పామిరెడ్డిపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీల సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీలను కేంద్ర ప్రభు త్వం కొలతలకు సంబంధం లేకుండా రోజుకు 600 కూలి ఇవ్వాలని అలాగే ఎండాకాలంలో ఉపాధి కూలీలకు అలవెన్స్ అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేవారు. ఉపాధి కూలీల పని ప్రదేశం లో టెంట్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, త్రాగునీరు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని నిబంధనలు ఉన్న అధికారులు నామమాత్రంగా అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఉపాధి హామీ కూలీలకు ఏడాదికి 200 రోజులు కుటుంబానికి పని ఇవ్వాలని అలాగే ఉపాధి హామీ కూలీల ఫోటో అప్డేట్ రోజుకు రెండు సార్లు ఇవ్వాలని నిబంధనను కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని ఆమన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 6న వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం మందు ధర్నా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ఉపాధి హామీ కూలీలు భారీగా తరలించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్, మోహన్, రాజు, మాసమ్మ, హైమావతి, నాగరాజు, మల్లేష్, మల్లమ్మ, శకుంతల, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా చెక్కు అందజేత

**బిజినేపల్లి, జూన్ 04 ప్రభాతవార్త :** పాలెం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లో ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా చేసిన పిట్టల వెంకటేష్ గుండెపోటుతో అకాల మృతి చెందడంతో బాధిత కుటుంబానికి భీమా చెక్కును మంగళవారం అందించారు. రూ. 2 లక్షల భీమా చెక్కును మృతుడి తల్లి పద్మకు బ్రాంచ్ మేనేజర్ సందీప్ కిరణ్ అందజేశారు. యూబీఐ బ్యాంక్‌లో ఖాతాదారులైన ప్రతి ఒక్కరు లైఫ్ ఇన్సూరెన్స్ తప్పకుండా చేసుకోవాలని సూచించారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి అనుకోని విధంగా దూరమైనప్పుడు ఇంటిల్లిపాది ఆర్థింకగా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఆదాయం కోల్పోయి కష్టాల్లో పడాల్సి వస్తుందని కావున ప్రతి ఒక్కరూ లైఫ్ ఇన్సూరెన్స్ ఉంటే కొంతవరకైనా ఆర్థిక ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఆదాయం కోల్పోయి కష్టాల్లో పడాల్సి వస్తుందని కావున ప్రతి ఒక్కరూ లైఫ్ ఇన్సూరెన్స్ ఉంటే కొంత వరకైనా ఆర్థిక ఇబ్బందుల నుంచి బయట పడవచ్చని చెప్పారు. అయితే చాలామంది ఇన్సూరెన్స్ ప్రీమియం ఎక్కువగా ఉంటుందన్న కారణంతో వెనుకడుగు వేస్తుంటారని, ఈ క్రమంలో సామాన్యులకు సైతం తక్కువ అందుబాటులో ఉండాలని తక్కువ ప్రీమియంతో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజనను తీసుకొచ్చిందని తెలిపారు. 2015లో అందుబాటులోకి తీసుకొచ్చిన ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా పాలసీ తీసుకున్న వ్యక్తి మరణించిన సందర్భంలో రూ. 2 లక్షల ఇన్సూరెన్స్ సొమ్ము అందుతుందని వివరించారు. చెక్కు అందించిన వారిలో బ్యాంక్ సిబ్బంది వెంకటేష్ నాయక్, స్రవంతి, శిరీష, జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.



భీమా చెక్కు అందజేస్తున్న దృశ్యం

## అరుణమ్మ గెలుపు పట్ల బిజెపి శ్రేణులు సంబరాలు..

**అమరచింత జూన్ 4 ప్రభాతవార్త :** పాలమూరు బిజెపి అభ్యర్థి డీకే అరుణమ్మ గెలుపు పట్ల మంగళవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని బిజెపి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి బిజెపి కట్ట దగ్గర బాణాసంచి పేల్చి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు, మెరువ రాజు, బిజెపి పట్టణ అధ్యక్షులు, క్యామ భాస్కర్ మాట్లాడుతూ, పాలమూరు పార్లమెంటు ఎన్నికలలో బిజెపి అభ్యర్థి డీకే అరుణమ్మను పాలమూరు ప్రజలు గెలిపించిన సందర్భంగా ప్రజలందరికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆదరించారని పాలమూరు అభివృద్ధికి డీకే అరుణమ్మ గెలుపు నిదర్శనమని వారన్నారు. అలాగే దేశంలో మూడవసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీకి దేశ ప్రజలు అవకాశం కల్పించినందుకు దేశ ప్రజలందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, బిజెపి కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



అమరచింతలో బిజెపి ఆధ్వర్యంలో సంబరాలు



అమరచింతలో బిజెపి ఆధ్వర్యంలో సంబరాలు

## సరైన యాజమాన్యంతో కందిసాగు లాభదాయకం

### కెవికె కో ఆర్డినేటర్ డా. ప్రభాకర్‌రెడ్డి

**బిజినేపల్లి, జూన్ 04 ప్రభాతవార్త :** కంది సాగులో రైతులు సరైన యాజమాన్య పద్ధతులను పాటిస్తే అధిక దిగుబడితో లాభాలను ఆర్జించవచ్చని కెవికె కో ఆర్డినేటర్ డా. ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పాలెంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం సామూహిక క్షేత్ర ప్రదర్శన శిక్షణ నిర్వహించి రైతులు అడిగిన సందేహాలకు శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. ఈ ఏడాది జాతీయ స్థాయిలో జాతీయ ఆహార భద్రత పథకం కింద అధిక మొత్తంలో పప్పు దినుసు పంటల సాగును ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఆహారంలో కంది వినియోగం ప్రాముఖ్యత, సాగు యాజమాన్యం, సస్యరక్షణ చర్యలు వంటివి వివరించారు. అనంతరం రైతులకు నాణ్యమైన కంది విత్తన రకాలైన తాండూరు కంది 3, టిడిఆర్ 59, విత్తనాలను, ప్రీ ఎమర్జెన్స్ అనే కలుపు మందును ఉచితంగా అందించి కందిసాగు చేపట్టేలా ప్రోత్సహించారు. కార్యక్రమంలో ఖానాపూర్, నల్లవెల్లి, పర్వతాపూర్, యత్మతాపూర్, వసంతాపూర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



రైతులకు ఉచితంగా కంది విత్తనాలు, క్రిమిసంహారకాలను అందజేస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

## గెలుపొందిన బిజెపి అభ్యర్థి డికె అరుణమ్మ

### సంబరాలు చేసుకున్న బిజెపి శ్రేణులు



**మక్తల్, జూన్ 04 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణంలో పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డికె అరుణమ్మ గెలుపొందిన సందర్భంగా విజయం బిజెపి నాయకులు విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రేణుక నరసింహ, నరెందర్, బిజెవైఎం జిల్లా నాయకులు మహేష్ సాగర్, రామ్, మాధవ్, రాజాగౌడ్, సత్యారెడ్డి, పాపిరెడ్డి, బ్యాటరీ రాజు, అంజి, రమేష్, బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఆంధ్రలో టిడిపి ఘన విజయంపై హర్షం

**బిజినేపల్లి, జూన్ 04 ప్రభాతవార్త :** అరాచక పాలనకు అంతం పలుకుతూ టిడిపి అధినేత నారా చంద్రబాబునా యుడు ఆధ్వర్యంలో కూటమి ఘన విజయం సాధించడంపై తెలుగు యువత మండల అధ్యక్షుడు కటికె సుల్తాన్ హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో మంగళవారం తెలుగుదేశం నాయకులు కటికె సుల్తాన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో గెలుపొందిన టిడిపి ఎమ్మెల్యేలకు, పార్లమెంట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ విజయం స్ఫూర్తితో రాబోయే రోజుల్లో తెలంగాణ టిడిపి జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.



## నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవికి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**గద్వాల ప్రతినిధి జూన్ 4 ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ ఎంపీగా గెలుపొందిన అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గద్వాల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. స్వీట్లు తినిపించారు. ఆయన భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి. గట్టు కృష్ణ మూర్తి, సత్యనారాయణ, గద్వాల్ జిల్లా కౌన్సిలర్ గంజీపేట శంకర్, ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ బండారి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరమ్య ఇండస్ట్రీస్ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి, పార్లమెంట్ నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి అత్యధిక మెజార్టీతో గెలిపించిన జోగులాంబ గద్వాల్ జిల్లా ఓటరు మహాశయులందరికి పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లు రవిని కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. గద్వాల్ జిల్లాకాంగ్రెస్ పార్టీనాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.





ఎంపీగా గెలిచిన డాక్టర్ మల్లు రవిని అభినందిస్తున్న నాయకులు

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులు




**చిన్నచింతకుంట, జూన్ 04 ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మండలంలోని అల్లిపూర్ గ్రామానికి చెందిన క్రీడాకారులు ఎంపికయ్యారు. గత నెల 22న అంతర్ జిల్లాల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో గ్రామానికి చెందిన సీనియర్ విభగంలో నవీన్ అండర్ 8 బాలికల విభాగంలో సుచిత్ర, అశ్విని, అండర్ 14 బాలికల విభాగంలో టి. నందిని, సీనియర్ విభాగంలో నవీన్‌లు పాల్గొన్నారు. ఈ పోటీల్లో రన్నింగ్, జంప్ విభాగంలో చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్రాస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అర్హత సాధించారు. ఈనెల 6,7 తేదీలలో వరంగల్ జిల్లాలోని హనుమకొండలో జరిగే పోటీల్లో పాల్గొంటున్నామని క్రీడాకారులు తెలిపారు. రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికవడంపై గ్రామస్తులు క్రీడాకారులను అభినందించారు.

## బాబు గెలుపుతో సంబరాలు చేసుకున్న టిడిపి నాయకులు



**వనపర్తి ప్రతినిధి జూన్ 4 ప్రభాతవార్త :** తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎన్‌డిఎ ప్రెంట్ ఘన విజయం సాదించినందుకు టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు , బి రాములు మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య రాజీవ్ చౌక్ నందు ఘనంగా వెడుకలు నిర్వహించారు. తోలుత చంద్రబాబు నాయుడి చిత్రపటానికి క్షరాబిషేకం చెసి, బాణసంచాలు కాల్చి, మిటాయిలు పంచటం జరిగింది, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎపి లో జగన్ అరాచక ప్రభుత్వం పై ప్రజలు ఆగ్రతో నిశబ్ద విప్లవం ద్వార చంద్రబాబు నాయుడిని అఖండ విజయంతో గెలిపించారని తెలిపారు. ఎపి లోబాబు గెలుపుతో తెలంగాణలో కూడ పార్టీ పుంజుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆవుల నాగన్న కొత్తగొల్ల శంకర్ హెూటల్ బలరాం, డి బాలరాజ్ గంధం కృష్ణ తదితరులు పాల్గొన్నారు. వీడిన నాయకులు టిడిపిలో చేరాలి విజ్ఞప్తి చేశారు.

## ఎంపీ మల్లురవి గెలుపు పట్ల విజయోత్సవ సంబురాలు...



**వెల్దండ, జూన్ 04 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎంపీగా డాక్టర్ మల్లురవి గెలుపొందడంతో హైదరా బాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతి లాల్‌నాయక్ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబు రాలు నిర్వహించుకు న్నారు. ఈ సందర్భంగా మోతిలాల్‌నాయక్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను గెలిపించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరికి సమన్యాయం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, నరేష్, శ్రీనివాస్‌యాదవ్, నాయకులు హరికిషన్‌నాయక్, పత్యానాయక్, రాణి, రాంచంద్రయ్య, అంజయ్య, కృష్ణ ముదిరాజ్, గోపాల్‌నాయక్, జయరాం, విమల్, లక్ష్మణ్‌నాయక్, ముదిగొండ రమేష్, పోలే రాజు, భరత్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## అమరచింతలో తెలుగు తమ్ముళ్ల సంబరాలు



**అమరచింత జూన్ 4 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి పార్టీ భారీ మెజార్టీ సాధించిన సందర్భంగా టిడిపి పార్టీ ఆధ్వ ర్యంలో టిడిపి శ్రేణులు బస్టాండ్‌లో టిడిపి వ్యవ స్థాపక అధ్యక్షులు నంద మూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి పట్టణంలో భారీ మో టర్ సైకిల్ ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భం గా అమరచింత టిడిపి పార్టీ మండల అధ్యక్షులు, మోదీ మనోహరాజ్ మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హైదారాబాద్‌తో పాటు ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత టిడిపి పార్టీకే దక్కిందని టిడిపి పార్టీకి ఆంధ్రలో ప్రజలు పట్టం కట్టారని నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి ప్రదాత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎంపి మల్లురవిని సన్మానించిన యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జోగుల రవి



**ఇటిక్యాల, జూన్ 04 ప్రభాతవార్త :** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కేంద్రంలో మంగళవారం పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ లో భాగంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపిగా 76, వేల 174ఓట్లతో డా. మల్లురవి భారీ మెజార్టీతో గెలుపొందారు. అదేవిధంగా డా. మల్లురవి గెలుపుకోసం ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సారథ్యంలో ఆయన గెలుపుకోసం చేసిన కృషి అభినందనీయమని అందులో భాగంగా కౌంటింగ్ కేంద్రం వద్ద అలంపూర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి తాజా మాజీ సర్పంచ్ జోగుల రవి కాంగ్రెస్ ఎంపిగా గెలిచిన మల్లురవిని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భారీ మెజార్టీతో గెలిచిన ఎంపి మల్లురవికి అలంపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాజా, మాజీ సర్పంచ్ జోగుల రవి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు పచ్చర్ల కుమార్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల పాడిగేదె మృతి



**మహ్మదాబాద్,జూన్ 04 ప్రభాతవార్త :** మహ్మదాబాద్ మండలం వెంకట్‌రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు ప్యార్ కంపల్లి గోపాల్ పాడిగేదె సాయంత్రం 4 గం.ల సమయంలో మేతమేస్తూ పక్కన ఉన్న ఎల్టిలైన్ స్తంభం సపోర్టు వైరుకు తగిలి మృతి చెందినట్లు రైతు తెలిపారు. వెంకట్‌రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బసిరెడ్డి పొలంలో బోరుబావు దగ్గర ఘటన జరిగినట్లు గుర్తించారు. స్తంభానికి ఎల్‌టి లైన్ కాసారముకు జంపర్ తగలడంతో స్తంబానికి ఉన్న సపోర్టు వైర్‌కు ఎలాంటి ఫ్యూజ్ లేకపోవడంతో కరెంటు సరఫరా అయి ప్రమాదం జరిగినట్లు గుర్తించారు. పాలు అమ్ముకుని బతుకుతున్న గోపాల్ బర్రె మృతి చెందడం బాధాకరమని స్థానికులు అన్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే సుమారు 80 వేల విలువ చేసే పాడిగేదె మృతి చెందింని రైతు తమ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారులు, ప్రభుత్వం గోపాల్‌ను ఆదుకుని ఆర్థిక సహాయం చేయలని గోపాల్ కోరారు. అలాగే పాత కరెంటు తీగలు తెగిపోవడం వలన 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్ కరెంటు లైన్లు స్తంభాలు కావడం వల్లనే గ్రామంలో తరచుగా ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు పలుమార్లు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. లూజు లైన్లు సరిచేయడం లేదని వివరించారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా కొత్త విద్యుత్ లైన్లు, స్తంభాలు ఏర్పాటు చేయాలని బొమ్మికుంట తండా ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులు క్రీడల పట్ల మక్కువ చూపాలి..

### రత్నగిరి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ జూపల్లి అరుణ్

**కొల్లాపూర్,జూన్ 04 ప్రభాతవార్త :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అప్పుడే నిజమైన పోటీతత్వం అలవడతుందని రత్నగిరి ఫౌండేషన్ ట్రస్టీ జూపల్లి అరుణ్‌కుమార్ అన్నారు. సోమవారం గతనెల రోజులుగా వేసవి సెలవులను పురస్కరించుకుని విద్యార్థినీ, విద్యార్థులకు యువకులకు రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడల పట్ల మక్కువ పెంచేలా ఫ్రీ సమ్మర్ క్యాంపును నిర్వహిస్తున్న నేపథ్యంలో పాఠశాలల పున: ప్రారంభోత్సవం సమీపిస్తున్న సందర్భంగా ముగింపు కార్యక్రమం కొల్లాపూర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సమ్మర్ క్యాంపులో పాల్గొంటున్న విద్యార్థినీ, విద్యార్థులు, యువకులు డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి రత్నగిరి ఫౌండేషన్ జెండాలతో ర్యాలీగా పట్టణంలో కదం తొక్కారు. ఎన్టీఆర్ చౌరస్తాలో పిరమిడ్స్ వేసి చూపరులను ఆకట్టుకున్నారు. అనంతరం ర్యాలీగా మిని స్టేడియం చేరుకుని ముగింపు కార్యక్రమాన్ని రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ అధ్యక్షతన నిర్వహించారు. ఇందులో భాగంగా గత నెల రోజులుగా సమ్మర్ క్యాంపు వల్ల విద్యార్థుల అనుభూతిని వక్తల ముందు వ్యక్తపరిచారు. క్రీడలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఫిజికల్ ట్రైనర్స్ ప్రదర్శించిన స్పోర్ట్స్, మ్యూజికల్ సాంగ్ అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా రత్నగిరి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్ట్ జూపల్లి అరుణ్ మాట్లాడుతూ గతనెల రోజులుగా ఎండ తీవ్రత ఉన్న ప్రతి స్పోర్ట్స్‌కు ట్రైనర్ ఉంటూ విద్యార్థులను మానసిక ఉల్లాసవంతంగా తీర్చిదిద్దుతూ సమ్మర్ క్యాంపు నడిపిన




విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేస్తున్న దృశ్యం

ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు చదువుతో పాటు క్రీడల పట్ల మక్కువ పెంచేలా కృషి చేయాలని ఈ ప్రాంత విద్యార్థులు క్రీడల పరంగా ఏ స్థాయిలో ప్రతిభ కనబర్చిన దానికి రత్నగిరి ఫౌండేషన్ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లి నియోజకవర్గంలో స్పోర్ట్స్‌కు పెద్దపీట వేసే విధంగా కృషి చేస్తారని స్పష్టం చేశారు. అనంతరం సమ్మర్ క్యాంపు ముగింపు సందర్భంగా నిర్వహించిన ఫైనల్స్‌లో గెలుపొందిన విద్యార్థులతో పాటు సమ్మర్ క్యాంపుకు రిజిస్ట్రేషన్ చేసుకుని పాల్గొన్న వారందరికి మెడల్ సర్టిఫికెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రమ్య నాగరాజు, క్యాంప్ ట్రైనర్స్ మక్బుల్, ఉమాపతి, రవి, నాగరాజు, సురేష్, క్రాంతి సీనియర్ నాయకులు హనుమంత్ నాయక్, నరసింహరావు, పసుపుల నర్సింహ, నాగరాజు, ఎక్బాల్, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా దేవాలయ వార్షికోత్సవం..

### ముఖ్య అతిథిగా అభిమన్యురెడ్డి

**రాజాపూర్, జూన్ 04 ప్రభాతవార్త :** రాజాపూర్ మండలంలోని రాఘవపూర్ గ్రామంలో పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం దేవాలయ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డిని గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం ఆయన గ్రామంలో ఉన్న గ్రామ దేవతలు పోతురాజు, ఎల్లమ్మ, బొడ్రాయి, దేవతలకు ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు అభిమన్యురెడ్డికి వేద ఆశీర్వాదం అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి దొండ్లపల్లి పరిధిలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఉప సర్పంచ్‌లు, మాజీ వార్డు మెంబర్లు, యువసేన నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




పూజలు నిర్వహిస్తున్న చించోడ్ అభిమన్యురెడ్డి

## వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా గంధం ప్రశాంత్





రాష్ట్ర అధ్యక్షుడి చేత నియామకపత్రాన్ని తీసుకుంటున్న గంధం ప్రశాంత్

**వనపర్తి ప్రతినిధి జూన్ 4 ప్రభాతవార్త :** వినియోగదారుల హక్కుల సంస్థ నూతనంగా వనపర్తి జిల్లా అధ్యక్షుడునీ, కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు హరిబాబు చేతుల మీదుగా ఇతరులు జిల్లా కార్యవర్గ కమిటీ సభ్యులుగా నియామక పత్రాలు అందుకున్నారు. ప్రతి జిల్లాలో ప్రతి వినియోగదారుడు తనకున్న హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండి మార్కెట్లో కొనుగోలు విషయంలో ఎటువంటి అవతవకలు కనిపించినా ప్రశ్నించే విధంగా ఎదగాలని, కొనుగొలు విషయంలో జాగ్రత్త వహించాలనే ఆలోచనలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాలో వినియోగదారుల హక్కుల సంస్థ సభ్యులను నియమించమని అలాగే అవగాహన కార్యక్రమాలు ప్రారంభించామని చెప్పారు. వినియోగదారులు ఎక్కడైనా సరే మోసపోతే సలహాలు సూచనలకై మా సంస్థను సంప్రదించవచ్చు అని అన్నారు. ఇందులో భాగంగా జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ జిల్లాలో కమిటీని మరింత బలోపేతం చేస్తానని అలాగే వినియోగదారుల హక్కులను కాపాడేందుకు అవగాహన పరిచేందుకు నా వంతు కృషి చేస్తానని అలాగే వినియోగదారుల హక్కుల పరిరక్షణకై రాష్ట్ర కమిటీ ఇచ్చినటువంటి సూచనలు జిల్లా వినియోగదారులకు ఎప్పటికప్పుడు చేరవేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జి శివకుమార్, వందల రవి యాదవ్ కృష్ణప్పర సంఘం రాజు యాదవ్.

## అరుణమ్మ గెలుపు ఊరూరా సంబరాలు..



బిజెపి నాయకుల సంబరాలు



బిజెపి నాయకుల సంబరాలు

**చిన్నచింతకుంట,జూన్ 04 ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ ఎంపిగా డికె అరుణమ్మ విజయం సాధించడంతో మండలంలోని ఆయా గ్రామాల్లోని బిజెపి శ్రేణులు సంబరాలను జరుపుకున్నారు. మండల కేంద్రంలో డిజె సాంగ్స్‌తో బిజెపి కార్యకర్తలు డాన్సులు చేస్తూ, బాణాసంచా కాల్చుతూ సంబరాలను జరుపుకున్నారు. డికె అరుణమ్మ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు బిజెపి నియోజకవర్గ నాయకులు కురువ రమేష్ తెలిపారు. ఆయా గ్రామాల్లో బిజెపి కార్యకర్తలు బాణాసంచా పేల్చుతూ, మిఠాయిలు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు.

**బిజెపి శ్రేణుల సంబరాలు...**



**దేవరకద్ర,జూన్ 04 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ ఎంపిగా బిజెపి అభ్యర్థి డికె అరుణ్మ విజయ దుందుబి మోగించడంతో దేవరకద్ర నియోజకవర్గంలో ఆ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున మంగళవారం రాత్రి సంబరాలు జరుపుకున్నారు. దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి ఆదేశానుసారం నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈసంబరాలు నిర్వహించారు.పెద్దఎత్తున ఊరేగింపులు నిర్వహించి స్వీట్లు పంచిపెట్టారు. బాణాసంచా కాల్చారు. ఆనందం లో మునిగితేలారు. ఓటర్లకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**ఇచ్చిన మాట నిలబెట్టుకుంటా : ప్రశాంత్‌రెడ్డి**

ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాటను బిజెపి ఖచ్చితంగా నిలబెట్టుకుంటుందని ఆ పార్టీ దేవరకద్ర నియోజకవర్గ ఇంఛార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి అన్నారు.మహబూబ్‌నగర్ పార్టీ ఎంపిఅభ్యర్థి డికె అరుణమ్మకు పెద్ద ఎత్తున ఓట్లువేసి గెలిపించినందుకు ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

**బిజెపి విజయం పట్ల సంబరాలు..**

**మాగనూరు,జూన్04 ప్రభాతవార్త:**మండల కేంద్రంలోని పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పాలమూరు ఎంపి భాజపా అభ్యర్థి డికె అరుణ విజయం సాధించడంతో బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చౌరస్తాలో భాజపా నాయకులు,కార్యకర్తలు బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకుని విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాజపా మండల అధ్యక్షులు మాట్లాడుతూ ప్రజలందరూ పార్టీలకతీతంగా దేశంలో నరేంద్ర మోడీ పాలన ఉండాలన్న ఉద్దేశంతో ఓటువేసి గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా ఓటర్లు మాత్రం నిజాయితీకి ఓటువేసి డికె అరుణమ్మను గెలిపించినందుకు ప్రజలకు రుణపడి ఉంటామని అన్నారు. పార్టీలకతీతంగా అందరూ కలిసి కట్టుగా ఉండి మన ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అశోక్‌గౌడ్, భరత్, గొల్ల నారాయణ, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

**భాజపా గెలుపుపై పార్టీ నాయకుల సంబరాలు**



బిజెపి నాయకులు సంబరాలు నిర్వహిస్తున్న దృశ్యం

**రాజాపూర్,జూన్ 04 ప్రభాతవార్త :** లోక్‌సభ ఎన్నికల్లో డికె అరుణమ్మ విజయ ఢంకా మోగించారు. ఆమె గెలుపుపై భాజపా పార్టీ రాజాపూర్ మండల నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలుగా డికె అరుణమ్మ గెలుపుపై భాజపా పార్టీ కార్యాలయం ముందు రాజాపూర్ ముఖ్య కూడలిలో పార్టీ శ్రేణులు పటాసులు కాలుస్తూ ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం భాజపా పార్టీ మండల అధ్యక్షులు కావలి రామకృష్ణ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి మద్దతుగా నిలిచిన రాజాపూర్ మండల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ తరపున రాజాపూర్ మండలాన్ని అభివృద్ధి పరచడంలో ముందుంటానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో భారతీయ జనత పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వెల్దండ హాసిని



**వెల్దండ, జూన్ 04 ప్రభాతవార్త:**వైద్య విద్య ప్రవేశానికి నిర్వహించిన నీట్ ఫలితాల్లో వెల్దండ మండల కేంద్రానికి చెందిన వెల్దండ హాసిని 531 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభకనబర్చింది. వెల్దండ మండల కేంద్రానికి వెల్దండ రామకృష్ణాచారి వరలక్ష్మి దంపతుల ద్వితీయ కుమార్తె హాసిని 1 నుంచి 5వ తరగతి వరకు శ్రీ అరబిందో హైస్కూల్ కల్వకుర్తిలో, 6 నుంచి 10వ తరగతి వరకు కేంద్రీయ నవోదయ విద్యాలయం వట్టెంలో పూర్తి చేసుకున్నది. ఇంటర్మీడియట్ హైదరాబాద్‌లోని నాగోల్‌లో శ్రీ చైతన్య కళాశాలలో పూర్తి చేసింది. నీట్ ఫలితాల్లో మంచి ప్రతిభ కనబర్చడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేయగా, వెల్దండ మండల నాయకులు అభినందించారు.

## సీఎం ఇలాఖాలో కాంగ్రెస్ హవా...

**- ప్రతి రౌండ్‌లోనూ వంశీచంద్‌రెడ్డికి లీడ్ ఇచ్చిన ఓటర్లు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 4, ప్రభాతవార్త :** లోక్ సభ ఎన్నికల్లో సీఎం సొంత నియోజకవర్గంలో కాంగ్రెస్ హవా కొనసాగింది. మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీలో కౌంటింగ్ ప్రారంభం నుంచే ఉత్కంఠ నెలకొన్నది. అయితే ప్రతి రౌండ్‌లోనూ కొడంగల్ ప్రజలు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఓట్లు వేయడం విశేషం. మొత్తం 21 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరుగగా, అన్ని రౌండ్లలోనూ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి లీడ్ వచ్చింది. ఓటర్లు ముఖ్యమంత్రిపై తన అభిమానం చాటాకున్నట్లు చెప్పవచ్చు. అయితే అసెంబ్లీ ఫలితాల్లోనూ నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ మద్దతు తెలిపారు. ఇదే క్రమంలో పార్లమెంట్ ఎన్నికల్లోనూ సీఎం రేవంత్‌రెడ్డికి నియోజకవర్గ ప్రజలు మద్దతుగా నిలబడ్డారని చెప్పవచ్చు. బీజేపీ అభ్యర్థికి 65650ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి 84,414ఓట్లు వచ్చాయి.

**కొడంగల్ నియోజకవర్గంలో రౌండ్ల వారీగా..**

| క్ర.సం | డీకే అరుణ | సి వంశీచంద్‌రెడ్డి |
|---|---|---|
| 01 | 2491 | 4509 |
| 02 | 2510 | 4058 |
| 03 | 2921 | 3891 |
| 04 | 2799 | 4188 |
| 05 | 2864 | 2957 |
| 06 | 3943 | 4125 |
| 07 | 3227 | 4833 |
| 08 | 3111 | 4065 |
| 09 | 3052 | 5204 |
| 10 | 3813 | 4038 |
| 11 | 4059 | 4098 |
| 12 | 3365 | 4399 |
| 13. | 3033 | 4407 |
| 14 | 2813 | 3856 |
| 15 | 2515 | 3693 |
| 16 | 2560 | 4043 |
| 17 | 3057 | 4107 |
| 18 | 3558 | 5170 |
| 19 | 3451 | 3732 |
| 20 | 3044 | 4474 |
| 21 | 374 | 567 |
| మొత్తం | 62,560 | 84,414 |

## మల్లురవి గెలుపుతో కాంగ్రెస్ సంబరాలు



**కొల్లాపూర్,జూన్ 04 ప్రభాతవార్త :** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డా. మల్లురవి ఎంపిగా గెలవడంతో కొల్లాపూర్ నియోజకవర్గంలో పలు మండల కేంద్రాల్లో, వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు నిర్వహించింది. నియోజకవర్గంలో పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు నిర్వహించింది. నియోజకవర్గంలో పలు గ్రామాల బూతులలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ ఓట్లు వచ్చాయి. దీంతో డా. మల్లురవి సుమారు 80 వేల ఓట్ల గెలుపు దిశగా ప్రయాణించడానికి కొల్లాపూర్ నియోజకవర్గం ఓటర్లు కీలకంగా పని చేశారు. రాష్ట్రమంత్రి సొంత నియోజకవర్గం కావడంతో అలాగే నాగర్‌కర్నూల్ పార్లమెంట్ గెలుపు బాధిత ఇంచార్జిగా బాధ్యతలు నిర్వహించిన జూపల్లిపై పడడంతో పూర్తి స్థాయిలో నాయకులు పనిచేసి అత్యధిక మెజార్టీ సాధించడానికి కొల్లాపూర్ నియోజకవర్గం మల్లురవికి బాసటగా నిలిచింది. నాగర్‌కర్నూల్ గెలిచి తీరుతామని మంత్రి జూపల్లి మొదటి నుంచి చెబుతూనే ఉన్న మాటలు మంగళవారం ఫలితాలతో నిజమయ్యాయి. దీంతో కొల్లాపూర్ నియోజకవర్గంలో గ్రామ గ్రామాన టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు.

